# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ముక్కా రూపానంద రెడ్డి




**రైల్వే కోడూరు, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 27 :** అభివృద్ధి పనుల కోసం మంత్రి వర్యులు నారా లోకేష్‌ని కలసిన తెదేపా ఇంచార్జి కేయుడిఏ ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి మంగంపేట ఏపిఎండిసి స్కూల్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటు. చిట్వేలిలో ఎపిఎండిసి స్కూల్ ఏర్పాటు. రైల్వే కోడూరు ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చిట్వేలి, కోడూరులోని ఉర్దూ పాఠశాలలకు శాశ్వత భవన నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి, తెదేపా యువనేత నారా లోకేష్‌కి గురువారం వినతిపత్రం ఇవ్వగా ఆయన సానుకూలంగా స్పందించారని, అతి త్వరలో పనుల మంజూరు చేయడానికి కృషి చేస్తామని నారా లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారని రైల్వే కోడూరు నియోజకవర్గ భాద్యుడు, కుడా ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. సమస్యపై సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి తెదేపా యువనేత నారాలోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వసుతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా



## ఒంటి మిట్టలో శ్రీ కోదండ రామస్వామి ఆలయం
# వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి, 27 :** కడప జిల్లా,ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి వెల్లడించారు. ఒంటిమిట్టలో జరుగుతున్న పనులను టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మోంతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 5వ తేదీ నుండి 15 వ తేదీ వరకు జరుగనున్న శ్రీకోదండరామస్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు 5వ తేదీ అంకురార్పణ జరుగనుందని తెలియజేశారు. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి జరుగనుండగా, 11వ తేదీ శ్రీసీతారాముల కల్యాణోత్సవం జరుగనుందన్నారు. భక్తుల రద్దీ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టిటిడిలోని వివిధ విభాగాల అధికారులు ప్రణాళిక బద్దంగా పనులు చేస్తున్నారని వివరించారు. 2015 నుండి ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణం రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీసీతారాముల వారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారన్నారు. కల్యాణ వేదిక వద్ద భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలోను, ఆలయ పరిసర ప్రాంతాలలో మరింతగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, భక్తులు వీక్షించేలా ఎల్ ఈడీ స్క్రీన్‌లను, అన్నప్రసాదాల పంపిణి, భక్తులకు స్వామివారి తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీసీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. అంతకుముందు అదనపు ఈవోకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అటు తర్వాత ముఖ్యమంత్రివర్యులు వచ్చే మార్గాలను, ఆలయ పరిసరాలు, కల్యాణవేదిక, క్యూలైన్లు, భక్తులకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అటు తర్వాత జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ ఫోర్ట్ జీఎం శేషా రెడ్డి, విజిఓలు శ్రీ రామ్ కుమార్,సదాలక్ష్మి, అన్నప్రసాద విభాగం ప్రత్యేకాధికారి శ్రీ జీవిఎల్ ఎన్ శాస్త్రీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి





**కడప, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 27 :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఉమేష్ చంద్ర కళ్యాణ మండపంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి హాజరవ్వగా,డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్ షేక్, తదితరులు పాల్గొన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమ నిబంధనలతో ఉపవాసదీక్షల్లో పాల్గొంటారని, పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని, కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీకని పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం, మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తొలుత రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విరమించారు.అనంతరం ముస్లిం సోదరులు సామూహిక నమాజ్ పార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రెసిడెంట్,పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి,టిడిపి రాష్ట్ర సమన్వయ కార్యదర్శిలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ జిలాని భాష, టౌన్ మైనార్టీతో ఖాజా, టిడిపి జిల్లా సీనియర్ నాయకులు అమీర్ బాబు, ప్రముఖ సేవాకర్త, స్నేహశీలి, టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు జప్రూళ్ళ, సూర్యనారాయణ, మత గురువులు, ముస్లిం ప్రముఖులు,మైనారిటీ నాయకులు, టిడిపి నాయకులు అబుల్లా, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ పి.రంజిత్ భాష



**కర్నూలు, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది రోజున పి4 పాలసీని ప్రారంభించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.

## తడి&పొడి చెత్త నిర్వహణ, శిక్షణ
# కార్యక్రమాన్ని సందర్శించిన మంత్రి హరీష్ బాబు



**ధర్మవరం, రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్, మార్చి 27 :** గొట్లూరు గ్రామంలోని ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లో గత నాలుగు రోజులుగా తడి చెత్త & పొడి చెత్త నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిక్షణలో పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, గ్రామ స్థాయిలో పని చేసే ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయబడింది. శిక్షణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, సేంద్రీయ ఎరువుల తయారీ, పునర్వినియోగ పరచగల వస్తువుల వర్గీకరణ, వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత, పరిశుభ్రత పెంపు చర్యలు, వ్యర్థాల వర్గీకరణ ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ప్రజలు తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం పొందవచ్చని ఆయన వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ పంచాయతీ, స్థానిక ప్రభుత్వ సంస్థలు, మరియు పర్యావరణ నిపుణుల సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు తమ రోజువారీ వ్యర్థాలను వర్గీకరించి, సమర్థంగా నిర్వహించాలని హరీష్ బాబు గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టా నరసమ్మ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, గ్రామ స్థాయిలో పని చేసే ఇతర అధికారులు, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, బిజెపి నాయకులు గొట్లూరు అనిల్, కురుము నారాయణ, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు, కట్టుబడి వెంకటేష్, రాజు, సుబ్బరాయుడు, రామకృష్ణ, తలారి అంజి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక
## ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష



**కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 27 :** జిల్లా ప్రజా పరిషత్ కోఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సీఈఓ ఛాంబర్‌లో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నికకి సంబంధించి మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ నుండి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, కలెక్టర్ నామినేషన్ పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లా ప్రజా పరిషత్ కోఆప్టెడ్ మెంబర్ ఎన్నుకోవడానికి నోటిఫికేషన్ ఇవడం జరిగిందన్నారు.. అందులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల లోపు నామినేషన్లు తీసుకోవాల్సి ఉందన్నారు. 10 గంటలలోపు కేవలం 1 నామినేషన్ మాత్రమే రావడం జరిగిందన్నారు. సంబంధిత నామినేషన్‌ను స్క్రూటినీ చేసి వాలిడ్ నామినేషన్‌గా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు. పోటీ ఏమి లేనందున జిల్లా ప్రజా పరిషత్ కోఆప్టెడ్ మెంబర్‌గా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ కి డిక్లరేషన్ ఫామ్ అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారి చికిత్స కోసం రూ.10 లక్షలు మంజూరు
- పత్రం అందజేసిన మంత్రి హరీష్ బాబు




**ధర్మవరం, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** తలసేమియా సమస్యతో బాధపడుతున్న చిన్నారి శస్త్రచికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన పిక్కిలి లక్ష్మీనారాయణ, పిక్కిలి రాజేశ్వరిల 2 సంవత్సరాల తరువాయి 4లో..


# భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు



**ధర్మవరం రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్ మార్చి 27 :** బీజేపీ పార్టీ లోకి కొత్త సభ్యులు చేరికతో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని. మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు ఆనందం వ్యక్తపరిచారు. ధర్మవరం నియోజకవర్గాని అభివృద్ధివైపు పరుగులెత్తే విధంగా అందరు కలిసికట్టుగా పనిచేయాలి-మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు, ధర్మవరం పట్టణం పిఆర్‌టి స్ట్రీట్, 20వ వార్డుకు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు అన్నం శ్రీనివాసులు, రూరల్ మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన ఎంఆర్‌ఫిఎస్ నాయకులు శ్రీ సాకే అదెప్ప, తమ అనుచరులతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీశ్ బాబు, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని అనేక మౌలిక సదుపాయాల ప్రగతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రానికి, ప్రజలకు మరింత అభివృద్ధి చేకూర్చేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలీ, పార్టీలోకి కొత్త సభ్యులు చేరికతో బీజేపీ మరింత బలోపేతం అవుతోంది. అలాగే మనమందరం కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చెయ్యాలీ, ఎన్నికల అయిపోయిన తర్వాత మనమందరం కలిసి ధర్మవరం నియోజకవర్గాని అభివృద్ధివైపు పరుగులెత్తే విధంగా అందరు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అన్నం శ్రీనివాసులు, సాకే అదెప్ప మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని, పార్టీ ఇచ్చే బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, మాజీ రూరల్ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, శ్యాం రావు, శంకర్ చంద్ర, నారప్ప, పోతుకుంట రాజు, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఆటో యూనియన్ మూర్తి, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిన్న లింగమయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ చైర్మన్‌గా రామగోవింద రెడ్డి ఎన్నిక
## - ప్రకటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీధర్ చెరుకూరి





**కడప, పెన్ పవర్, మార్చి 27 :** కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవికి అభ్యర్థిని ప్రతిపాదించాలని జెడ్పీటీసీ సభ్యులను కోరడంతో.. పోరుమామిళ్ల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డిలు బి.మఠం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ప్రతిపాదించడంతో పాటు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. వైఎస్ఆర్సిపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో.. బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందా రెడ్డిని వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా ముత్యాల రామ గోవింద రెడ్డితో.. జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అమలులో వున్న శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించ బోవు బాధ్యతలను సత్యనిష్టతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డితో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్, యం.వి.రామచంద్రారెడ్డి,డిసీ గోవింద రెడ్డి,ఇతర నేతలు పాల్గొన్నారు.

జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జెడ్పీటీసీ, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా ప్రస్తుతం జిల్లా పరిషత్లో 48 మంది జెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జెడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైఎస్సార్సీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే వుండడంతో జడ్పిటిసి అధ్యక్ష ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా పరిషత్ కోఆప్షన్స్ సభ్యులు,జడ్పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీద రవిచంద్రను సన్మానించిన టీడీపీ మహిళా నేతలు



**నాయుడుపేట, పెన్ పవర్, ప్రతినిధి మార్చి 27 :** ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ను తిరుపతి జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత ఆధ్వర్యంలో పలువురు టీడీపీ మహిళా నేతలు ఘనంగా సన్మానించారు.బుదవారం నెల్లూరు నగరంలోని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర నివాసంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనాబాక భూలక్ష్మి,నాయుడుపేట మాజీ ఎంపీపీ తుపాకుల కన్నెమ్మ, నాయుడుపేట రూరల్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు సంపూర్ణమ్మ, తెలుగు మహిళా నేతలు అరుణ, లక్ష్మిలు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామేశ్వరంలో మోదీ శ్రీరామనవమి వేడుకలు



**కడప రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్ మార్చ్ 27 :** తమిళనాడు రామేశ్వరంలో శ్రీరామనవమి వేడుకలను ప్రధాని మోదీ జరుపుకోనున్నారు. ఏప్రిల్ 6న ఆలయంలో మోదీ ప్రత్యేక పూజలు చేస్తారు. అదే రోజున కొత్త 'పంబన్ బ్రిడ్జ్'ని ప్రారంభిస్తారు. పంబన్ బ్రిడ్జ్ తమిళనాడు ప్రధాన భూభాగాన్ని రామేశ్వరం ద్వీపంతో అనుసంధానిస్తుంది. సముద్రంలో ఉన్న పాత వంతెన తుప్పు పట్టడంతో 2022లో మూసేశారు. 1914లో నిర్మించిన ఆ వంతెన స్థానంలో కొత్త వంతెన ప్రజలకు అందుబాటులోకి రానుంది.

## మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### - జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** జిల్లాలో మాదకద్రవ్యాల సమూల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని...గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న మెడికల్ దుకాణాల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాథ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి



**కడప, పెన్ పవర్, మార్చి 27 :** కడప నగరంలోని నిరంజన్ నగర్‌లో గురు షరీఫ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్యక్రమం ప్రభుత్వం విప్&కడప శాసనసభ్యురాలు ఆర్ మాధవి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, వేణుగోపాల్ రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, రమణ రెడ్డి,రామకృష్ణ, తెలుగుదేశం కార్యకర్తలు, స్నేహితులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి అండగా నాయుడుపేట రోటరీ క్లబ్



**నాయుడు పేట, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 27 :** ఆర్థిక ఇబ్బందులు పడుతూ నర్సింగ్ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని శ్రీలక్ష్మికి నాయుడుపేట రోటరీ క్లబ్ వారు అండగా నిలిచారు. నాయుడుపేట మున్సిపాలిటీలో పారిశుద్య కార్మికురాలుగా పనిచేస్తున్న రాజేశ్వరి కుమార్తె శ్రీలక్ష్మి తల్లి సంపాదన పై ఆధారపడి ఇబ్బందులు పడుతూ నర్సింగ్ చదువుకుంటుంది. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యుఎస్ఏ మునగాల కృష్ణారావు ఆర్థిక సహాయంతో గురువారం నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెసల జయరాజు గోపాల్ విద్యార్థినికి ఒక లక్ష 20వేల రూపాయల నగదును అందజేశారు. విద్యార్థిని శ్రీలక్ష్మి నాలుగు సంవత్సరాల నర్సింగ్ చదువుకు అవసరమయ్యే ఖర్చు రోటరీ క్లబ్ భరిస్తుందని ఆయన తెలిపారు.విద్యా,వైద్యం, ఒంటరి మహిళ ఆర్థిక అభివృద్ధికి నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రాధాన్యత ఇస్తుందని ప్రెసిడెంట్ పెసల జయరాజ గోపాల్ తెలిపారు.

# ప్రజా రక్షణలో కడప నేత్ర

## నేత్ర వాహనంతో దొంగలకు భయమే..




**కడప, పెన్ పవర్, మార్చి 27 :** కడప నగరము పరిసర ప్రాంతాలలో పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడే ప్రజారక్షణలో నేత్ర వాహనం కడపలో జిల్లా పరిషత్ ప్రాంతంలో, ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ ప్రాంతంలో, సంధ్యా సర్కిల్ లైఫ్ స్టైల్ మాల్ దగ్గర, పోలీసుల ఆధ్వర్యంలో దర్శనం ఇచ్చింది. ఈ నేత్ర వాహనం ద్వారా ఏవైనా సంఘటనలు, అవసరమైనప్పుడు విషయాలను, చిత్రాలను, వీడియోలను, ఎంతకాలమైనా ఈ నేత్ర వాహనం ద్వారా విషయాలను పదిలపరచకోవచ్చునని అలాగే అవసరమైనప్పుడు నిక్షిప్తమైన వీడియోలను తనిఖీ చేసి సద్వినియోగం చేసుకోవచ్చు అని పోలీసు అధికారి తెలియజేశారు. అంతేకాకుండా నేత్ర ప్రజారక్షణ వాహనం వలన అనేక ఉపయోగాలున్నాయని పోలీస్ బృందం వారు తెలియజేశారు. ప్రజా మరియు ప్రైవేట్ ప్రాంతాలలో సురక్షితత మరియు భద్రత కోసం పర్యవేక్షణ. వాస్తవ సమయాల్లో ట్రాకింగ్ – కెమెరాలు, సెన్సార్లు, ఇతర పరికరాల ద్వారా గుర్తింపు కోసం అప్రమత్తత: నేరాలకు అడ్డుకట్ట వేసేలా జరుగుతుంది. పోలీసులకు డేటా సేకరణ–నేరాలు గుర్తించడానికి మరియు దర్యాప్తు చేయడానికి సహాయం. త్వరిత స్పందన: అనుమానాస్పద చర్యలను త్వరగా గుర్తించగలుగుతారు. ఫుటేజ్ సేకరణ మరియు డేటాబేస్ నిర్వహణ నిరంతర రికార్డింగ్ – కెమెరాలు, డ్రోన్స్ లేదా బాడీ కామ్‌ల నుండి డిజిటల్ డేటాబేస్‌లో సురక్షితంగా నిల్వ చేసిన ఫుటేజ్ మెటాడేటా ట్యాగింగ్ – సమయం, స్థలం, గుర్తింపు వంటి అంశాలను చేర్చడం. దీర్ఘకాలిక నిల్వ – భవిష్యత్తు దర్యాప్తులకు ఉపయోగపడేలా గోప్యతా చట్టాల పాటించడం – ఫుటేజ్ సేకరించడం మరియు నిల్వ చేయడం సరైన విధంగా ఫుటేజ్‌ను కేసుల గమనికలో ఉపయోగించడం నేర దృశ్యాల విశ్లేషణ–సాక్ష్యాలు సేకరించడం, అనుమానితులను లేదా సాక్షులను గుర్తించడం. ఇతర సాక్ష్యాలతో ఫుటేజ్ లింకింగ్ – సమయాలు, స్థలాలు నిర్ధారించుకోవడం సందేహాస్పద ప్రవర్తనను పరిశీలించడం – నేరాలకు సంబంధించి బదలాయింపుల గురించి కనుగొనడం కోర్టులో వీడియో ఆధారంగా సాక్ష్యమందించడం దర్యాప్తు మెరుగుపరచడం – ఫుటేజ్ ద్వారా లోతైన సమాచారం అందించడం ప్రజలకు ధైర్యం ఇవ్వడం మరియు నేరాలను నివారించడం స్పష్టమైన పర్యవేక్షణ వ్యవస్థలు–నేరస్తులు గమనించి తనిఖీ చేయబడతారని తెలుసుకుని నేరాలు తగ్గిస్తాయి. ప్రజలలో భద్రత యొక్క భావన–ప్రజలు భయపడకుండా తమ చుట్టుపక్కల చెలామణీ చేయగలుగుతారు. సమాజాన్ని ప్రేరేపించడం–పోలీసులతో కలిసి సురక్షితమైన వాతావరణాన్ని నెలకొల్పడం ప్రజలకు అవగాహన కల్పించడం పర్యవేక్షణ ఉన్నదని తెలియజేసి చట్టబద్ధమైన ప్రవర్తనను ప్రోత్సహించడం సురక్షితమైన వాతావరణం –నేరాలు తక్కువగా జరగటంతో సమాజం సుఖంగా ఉంటుంది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పుత్తా నరసింహా రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి..





**కమలాపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 27 :** కమలాపురం నగర పంచాయతీ అప్పయ్య పల్లిలో మాజీ ఎంపీటీసీ మోదిన్బి ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో ముందుగా మజీద్ ఏ మహమ్మదీయ దర్గా నందు రోజా అయిపోయిన తర్వాత మసీదులో ప్రార్థనలో కమలాపురం యువ ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి పెద్దాయన పాల్గొన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని, వారితో కలిసి అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్





**అనంతపురం, జిల్లా పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** దాతృత్వానికి ప్రతీక రంజాన్ మాసమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని నగరంలోని 42వ డివిజన్‌లో కార్పొరేటర్ రహంతుల్లా, 43వ డివిజన్‌లో సయ్యద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అందించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు.పేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న భావనతో రంజాన్ తోఫాలు అందించడం అభినందనీయమన్నారు.ఆయా కార్యక్రమాలలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రా రెడ్డి,డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కార్పొరేటర్లు ఇషాక్,కమల్ భూషణ్, శ్రీనివాసులు,మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజ్వాన్,యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కాకర్ల శీన,షేక్షావలి, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ అబ్దుల్, సయ్యద్ అమాన్, సయ్యద్ ఉమేరా, కిషోర్, రమణ షేక్ష,జహీర్, దాదు, రామచంద్ర, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో మెడికల్ క్యాంప్ : మంత్రి హరీష్ బాబు



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది. – మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి సహకారంతో ముదిగుబ్బ, తాడిమర్రి, బత్తలపల్లి మండలాల్లో ఏప్రిల్ 7, 8, 9 తేదీల్లో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించనున్నారు. ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించేందుకు ఎన్జీవో హోమ్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ హరీష్ బాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో పాటు ఇతర ఆరోగ్య సేవా సిబ్బంది హాజరై ఈ మెడికల్ క్యాంప్ నిర్వహణకు అవసరమైన సమగ్ర ప్రణాళికపై చర్చించారు. క్యాంప్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది సమీకరణ, లాజిస్టిక్స్ తదితర అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ హరీష్ బాబు గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గార్ల సంకల్పంతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది. ఈ మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు. అలాగే ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల పాత్ర కీలకమైనదని, వారు గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, మంత్రి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది ఆశా చెంచుకృష్ణయ్య



**నాయుడు పేట :పెన్ పవర్ ప్రతినిధి మార్చి 27 :** నాయుడుపేట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా న్యాయవాది ఆశా చెంచుకృష్ణయ్య ఎన్నికయ్యారు.గురువారం నాయుడుపేట బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన రసవత్తరం గా ఎన్నికల్లో ఆశా చెంచుకృష్ణయ్య విజయం సాధించారు.అలాగే ఉపాధ్యక్షులుగా చిట్టేటి. నారాయణ,ప్రధానకార్యదర్శిగా పోట్లపూడి శ్రీనివాసులు, కోశాధికారిగా ఎ.పరశురామయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి. చిరంజీవి బాబు, కె.నిత్య, కె.సుబ్రహ్మణ్యం,షేక్.అమానుల్లా లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశా చెంచుకృష్ణయ్య మాట్లాడుతూ తన విజయం కోసం సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో న్యాయవాదుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలియజేశారు.నాయుడుపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి పలువురు న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## చిన్నారి చికిత్స కోసం రూ.10 లక్షలు మంజూరు

**3వ పేజీ తరువాయి** కుమారుడు విష్ణు తేజ గత ఒక సంవత్సరం నుండి తలసేమియా సమస్యతో బాధపడుతుండేవాడు. వైద్యుల సలహా మేరకు శస్త్రచికిత్స చేయించాల్సి ఉండగా దానికోసం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని తమ బాబు చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా వారు కోరారు. హైదరాబాదులోని అమెరికన్ ఆంకాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారి శస్త్రచికిత్స కోసం మంత్రిగారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రంతో పాటు మంత్రిగారి లేఖను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఎన్డీఏ కార్యాలయంలో ఆ చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారు ఆసుపత్రి వారిని కోరారని, ఆ చిన్నారి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాల్సిందిగా మంత్రిగారు ఆకాంక్షిస్తున్నారని ఆయన తెలియజేశారు. తమ చిన్నారి ప్రాణాలను నిలబెట్టడం కోసం మంత్రివర్యులు సత్య కుమార్ గారు చేసిన సహాయానికి ఆ చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డి సిఎం వాహను ఢీకొని సైనికుడు మృతి

**అర్ధవీడు.పెన్ పవర్ మార్చి 27 :** ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న సైనికుడు మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కుప్పకూలారు. వివరాల ప్రకారం మండల కేంద్రమైన అర్ధవీడు గ్రామ పంచాయితీ పరిధిలోనున్న నారాయణ పల్లె గ్రామ నివాసి సగిలి రంగారెడ్డి అనే మాజీ సైనికునీ కుమారుడు సగిలి ఇంద్రసేనా రెడ్డి(26) మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి హైదరాబాదు లో జరిగిన పెళ్లి శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి బైక్ పై ప్రయాణిస్తున్న తరుణంలో పల్నాడు జిల్లా మాచర్ల మండలం సమీపంలో డీసీఎం వాహనం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

## ఏపీలో ఏప్రిల్ 7 నుంచి సమ్మెటివ్-2 పరీక్షలు



**అమరావతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్, మార్చి 27 :** ఏపీ రాష్ట్రంలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సమ్మె టివ్ -2 పరీక్షలు ఏప్రిల్ 7 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, తొమ్మిదో తరగతి వారికి ఉదయం 9 గంటల నుంచి 12.15 గంటల వరకు వీటిని నిర్వహించనున్నారు. మూల్యాంకనం ఏప్రిల్ 19 నాటికి పూర్తి చేసి, ప్రొగ్రెస్ కార్డులను 21న ఇస్తారు.

## అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే అర్జీదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్ కార్యాలయాలను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణాలను సరైన విధంగా నిర్వహణ చేయాలని, రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని మరియు కార్యాలయాలకు వచ్చే పిటిషనర్లతో సత్ప్రవర్తనతో ఉండాలని తగిన సూచనలు జారీ చేశారు. ఆయా తహసీల్దార్ కార్యాలయాలకు కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, ఆహ్లాదకర వాతావరణాన్ని తయారు చేయాలన్నారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ కంబదూరు ఎంపీపీ ఎన్నికల సందర్శన/తనిఖీకి పరిశీలకుడిగా హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత కంబదూరులోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను జెసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, కుందుర్పి, శెట్టూరు తహసీల్దార్లు పాల్గొన్నారు.


## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ప్రముఖ నాయకులు



**అనంతపురం పెన్ పవర్ మార్చ్ 27 :** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.శివశంకర్ నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి, అనంతపురం జిల్లాకు చెందిన సాకే శైలజానాథ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి అనంతపురం మేయర్ వసీం, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. అనంతరం వారు జగన్మోహన్ రెడ్డికి జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారితో మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ అపద్ధపు హామీలను ఎండగట్టాలని సూచించారు.

## 28న 'మీ సమస్య-మా పరిష్కారం'

### రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు, పెన్ పవర్, మార్చ్ 27 :** కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 28వ తేదీన 'మీ సమస్య – మా పరిష్కారం' అనే కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ 'మీ సమస్య–మా పరిష్కారం' కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి టీజీ భరత్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి కార్యాలయంలోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం ప్రకటనలో కోరింది.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.. ఇఫ్తియార్ విందు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ప్రతినిధి, మార్చ్27 :** శ్రీకాళహస్తి పట్టణంలో రంజాన్ మాస సందర్భంగా ముస్లిం సోదరులకు. నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎస్సీ ఎస్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తియార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వాక్ఫ బోర్డ్ మాజీ చైర్మన్ షేక్ సిరాజ్ భాష. రాష్ట్ర బీసీ సెల్ నాయకులు జి.వి.ఆర్.రెడ్డి ముస్లిం నాయకులు షేక్ జూమ్లేష షేక్ లాల్ బాషా దావూద్ భాయ్ ఎస్ జానీ భాష. రాజారెడ్డి రాజేంద్ర నాయుడు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు ఎమ్మెల్యే బొజ్జలకు కృతజ్ఞతలు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 27 :** శ్రీకాళహస్తి నియోజకవర్గ ముస్లిం సోదరుల కోసం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈదులగుంట ఈద్గా వద్ద ముస్లిం సోదరుల కోసం నిధులు కేటాయించి. ముస్లింల కొరకు ఎంతో పవిత్రమైన నమాజ్ వాల్"రంజాన్ పండుగ నమాజ్ చదువుటకు సిమెంటుతో ప్లాట్ ఫామ్. బూత్ బంగ్లాల తయారైన షాదీ మహాల్ పెయింటింగు లైటింగ్ ఫ్యాన్స్ సిమెంటుతో మరమ్మత్తు పనులు చేయించిన మా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గ ముస్లిం సోదరుల తరపున ధన్యవాదములు అల్లా దయవల్ల. బొజ్జల కుటుంబం చల్లగా ఉండాలని ముస్లిం సోదరులు "దువా "చేస్తామని ఇక్కడ జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించాము. షాకిర్ అలీ. షఫీ. ఖాదర్ భాషా. ఖలీల్ భాషా16 వార్డు ప్రెసిడెంట్. మీర్జా. ఖాదర్. సాజిద్. ఆరిఫ్. నయీమ్. తదితర ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల్లో భరోసా... ప్రభుత్వ నిర్ణయంతో ఏపీ ఎన్జీజీఓ అధ్యక్షులు ఆనందబాబు



**పలమనేరు, పెన్ పవర్ మార్చి 27 :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు తాము ప్రభుత్వం వద్ద దాచి ఉంచిన జీపీఎఫ్, ఏ.పీ.జీ.ఎల్.ఐ. మొత్తాలను ఉద్యోగులకు గత ప్రభుత్వం సకాలంలో మంజూరు చేయకుండా తీవ్ర ఇబ్బందులు పడిన నేపథ్యంలో ఉద్యోగుల బాధలను అర్థం చేసుకున్న ప్రభుత్వం ఆర్థిక కష్టాలలో ఉన్నప్పటికినీ దాదాపు రూ. 6200 కోట్లు మొత్తాన్ని చెల్లింపులు చేసి భరోసా మరియు పూర్తి విశ్వాసం నింపిందని పలమనేరు ఎన్జీఓ సంఘం అధ్యక్షులు, ఏపీజేఏసీ ఛైర్మెన్ ఆనందబాబు పేర్కొన్నారు. ఆగిపోయిన ఉద్యోగుల పిల్లల పెళ్లిళ్లు, గృహ నిర్మాణాలు, పిల్లల చదువులు, వైద్య చికిత్సలు తిరిగి గాడిలో పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సీపీఎస్ ఉద్యోగుల ఖాతాలలో ఈ తేదీ వరకు ఎటువంటి బాకీ లేకుండా జమ చేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఉద్యోగులకు సంబంధించి మిగతా ఆర్థిక ఆర్థికేతర సమస్యలపైన ప్రభుత్వం తప్పక పరిష్కారం చూపెడుతుందని స్థానిక ఎన్జీఓ హోం నుండి ఆయన పేర్కొన్నారు.

## పలమనేరులో చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేల సందడి



**పలమనేరు పెన్ పవర్ మార్చి 27 :** ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో మరియు జిల్లా ముఖ్య నేతలతో పలమనేరు గురువారం సందడిగా మారింది. పుంగనూరులో ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి బాధితులను వెళ్లి పరామర్శించాలని పార్టీ ఆదేశించింది.దీంతో చంద్రగిరి,కాళహస్తి, చిత్తూరు,పూతలపట్టు ఎమ్మెల్యేలు పులివర్తి నాని,బొజ్జల సుధీర్ రెడ్డి,గురుజాల జగన్ మోహన్,మురళీ మోహన్ లు స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి స్వగృహనికి చేరుకున్నారు.దీంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సందడి వాతావరణం కనిపించింది.ఇక్కడ అల్పాహార విందు అనంతరం ఎమ్మెల్యేలందరూ కలసి పుంగనూరు నియోజకవర్గంలోని కృష్ణాపురం గ్రామానికి చేరుకున్నారు. ఎమ్మెల్యేలతో పాటు జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్, జయప్రకాశ్ నాయుడు,పలమనేరు కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ తదితరులున్నారు.

### ఇంటి పన్ను బకాయిదారులకు శుభవార్త : ఎమ్మెల్యే డా.పాశిం



**గూడూరు, పెన్ పవర్, మార్చి 27 :** గూడూరు మునిసిపాలిటీ పరిధిలో గత కొద్ది సంవత్సరాలుగా ఇంటి పన్ను, ఖాళీ స్థలపు పన్ను చెల్లించకుండా ఉన్న యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. ఈ విషయాన్ని శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం, ఇంటి పన్నుపై పడిన వడ్డీకి 50% రాయితీ అందించనున్నారు. గతంలో పన్ను చెల్లించకుండా ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బకాయిలను చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించండి అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ వెసులుబాటును ఉపయోగించుకుని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పాశిం సునీల్ కుమార్ అన్నారు.

# విద్యార్థుల సేవలో కడప మలబార్ గోల్డ్






**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** కడప నగరంలోని మల్బార్ గోల్డ్స్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కడపజిల్లా స్కూల్స్ కాలేజెస్ లో నీ బాలికలకు స్కాలర్షిప్ ఏర్పాటు చేయడం జరిగింది . దేశవ్యాప్తంగా మలబార్ గోల్డ్ వారు 16 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టగా కడప జిల్లాలో 21 మంది బాలికలకు ఆరు లక్షలతో ఈ స్కాలర్షిప్ అందించడం జరిగింది. మలబార్ గోల్డ్స్ ఇలాంటి మరెన్నో చేయాలని కోరుకుంటూ మలబార్ గోల్డ్ వారు యాజమాన్యాన్ని అభినందించారు.

ఇలాంటి కాంపిటీషన్స్ లో బాలికలు మునుముందు ఇలాంటివి ఎన్నో చేయాలని ఉన్నత స్థానాలు చేరుకోవాలని చెప్పి వారికి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సేవాకర్త, స్నేహశీలి, టిడిపి కడప పట్టణ ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, మరియు మలబార్ గోల్డ్ యాజమాన్యం, గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి వేడుకలు





**అన్నమయ్య, పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** 108 అడుగుల అన్నమాచార్యుల వారి విగ్రహం వద్ద టిటిడి ఆధ్వర్యంలో సంగీత ఘోష్టిఘానం. సంగీత ఘోష్టిగానంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమరనాథ్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించి వారికి శ్రీవారి ప్రసాదం ను అందజేశారు తిరుమల తిరుపతి దేవస్థానం వారు, వారితో పాటు మాజీ సంయుక్త కార్యదర్శి చొప్పా యల్లా రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాళ్లపాక సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ మధుబాబు,వార్డ్ మెంబర్ శివరాజు మాజీ ఎంపీటీసీ రెడ్డయ్య, గాదే భాస్కర్, మల్లికార్జున రాజు, విశ్వనాథ్, నారయ్య యాదవ్ తదితరలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### బిడ్డలంటే... తల్లిదండ్రుల కన్నీళ్ళు తుడవాలి గానీ..

## కడుపుకోతకు, కన్నీళ్ళకూ కారణం కాకూడదు



**సేకరణ : సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి**
**శ్రీరామచంద్ర మిషన్ కడప**

**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** సంధ్యాసమయం.. ఆఫీసు నుండి వచ్చిన కుమార్ భార్య సరితను పిలచి, "సరితా..! నాకు బెంగుళూరుకు ట్రాన్సఫర్ అయింది. అక్కడ అద్దెలు ఎక్కువ. ఇంకా ఇతర ఖర్చులు కూడా బాగా పెరుగుతాయి.. అందుకే చిన్న ఇల్లు మాత్రమే తీసుకోగలను.. మనం అక్కడ ఉందాం.. అమ్మను ఇక్కడ ఓల్డేజ్ హోమ్ లో ఉంచుదాం" అన్నాడు.. పక్క గదిలో ఉన్న తల్లి ఈ మాటలు వినగానే కన్నీటి పర్యంతమయ్యింది.. "ఏమండీ ! ఒక పని చెయ్యండి.. నేనూ, అత్తయ్యా ఇక్కడే ఉంటాము.. మీరు వెళ్ళండి.. పెద్ద ఇల్లు దొరికాక చెప్పండి. మేమిద్దరం అప్పుడు వస్తాం" అంది.. "అదెలా...! నేనొక్కడినే ఎలా వెళ్తాను?" అన్నాడు. "మీరు చాలా సార్లు నాతో అన్న మాటలు, గుర్తున్నాయా?! మా నాన్న నా



చిన్నప్పుడే పోయాడు. అప్పటి నుంచి మా అమ్మ పాచి పనులు చేస్తూ నన్ను పెంచి చదివించింది అని చెప్పారుగా..! మీ ఆకలి తీరితే తన ఆకలి తీరినట్లు భావించేది అనికూడా అన్నారుకదా..! మరి ఆమెను ఈ వయసులో ఒక్క దానినే.. అదీ వృద్ధాశ్రమంలో అనాథలా వదిలేసి ఎలా వెళ్తామండీ?! ఒక్క మాట చెప్పనా ! మీ చిన్నప్పుడు ఆమె మిమ్మల్ని ఏ అనాథాశ్రమంలో వదలి వేరే పెళ్ళి చేసుకుని ఉంటే మీ పరిస్థితి ఏంటి? కోడలు తన కొడుకుతో అంటున్న ఈ మాటలు వినగానే.. తల్లి పశ్చాత్తాపంతో, మనసులోనే... "ఇలాంటి నా బంగారు కోడలినా ! ఇన్నాళ్లూ వాళ్ళ మాటలు వీళ్ళ మాటలు విని అత్తగారినన్న అహంకారంతో ఆమెను బాధ పెట్టాను!" అని తనను తానే తిట్టుకుని, గదిలోంచి బయటకు వచ్చి కోడలిని గట్టిగా హత్తుకుని నన్ను క్షమించమ్మా! అని ఏడ్చేసింది..'ఆడదానికి ఆడదే శత్రువని' ఎవరన్నారు?! ఒక ఆడదాని బాధ మరొక ఆడదానికే తెలుస్తుంది.. ఈ దృశ్యం చూడగానే సిగ్గుతో తలదించుకున్నాడు కుమార్. బిడ్డలంటే.. అమ్మ కన్నీరు తుడవాలి. కానీ, అమ్మ కన్నీటికి కారణం కాకూడదు..

### కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు

## సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల విజిట్




**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప జి.శ్రీదేవి వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే కమలాపురం మండల న్యాయ సమితిని, జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని, ప్రొద్దుటూరు మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, జమ్మలమడుగు మరియు ప్రొద్దుటూర సబ్ జైలుల సూపర్డెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.



## రాచర్ల వైసిపి కన్వీనగా సీఆర్ఐ మురళి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 27 :** రాచర్ల మండల వైసీపీ పార్టీ కన్వీనర్గా సిఆర్ఐ మురళిని నియమిస్తూ ఆపార్టీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. సీ ఆర్ ఐ మురళి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేశారు. అప్పటి ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు విధేయుడుగా రాచర్ల మండలంలో పార్టీని తన భుజస్కంధాల పై వేసుకొని పనిచేశారు . అనంతరం జరిగిన పరిణామాల్లో కూడా పార్టీలో కీలక పాత్రపోషించారు. వై కాపాకు మండలంలో పూర్వవైభవానికి పాటుపడుతూనే ఉన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ సి ఆర్ ఐ మురళిని మండల కన్వీనర్ గా నియమించారు. తనను మండల కన్వీనర్గా ఎంపికకు తోడ్పాటుఅందించిన అన్నా రాంబాబుకు ప్రస్తుత వైకాపా గిద్దలూరు ఇంచార్జి నాగార్జున రెడ్డి కి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ మండలంలో అందరిని కలుపుకుపోయి అందరి సహకారం తో వై కాపాకు తిరిగి పూర్వ వైభవం తెస్తానని తెలిపారు . ఇప్పటికి వైకాపా ప్రజాహృదయాల్లో పటిష్టంగా ఉందన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం




**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 27 :** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇవాళ 37 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇన్చార్జి 'పేట' రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి లో విద్యార్థి సంఘాల ఆగ్రహం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, మార్చి 27 :** శ్రీకాళహస్తిలో ప్రైవేటు పాఠశాలలు విద్యాశాఖ ఆదేశాలు బేకతారు చేస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. పట్నంలో పాఠశాల నిర్వహిస్తున్న పలు ప్రైవేటు పాఠశాలలను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులను బయటకు పంపించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, చెతు, హరీష్, పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పాఠశాలల్లో వాటర్ బెల్ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, మార్చ్ 27 :** శ్రీకాళహస్తి పరిధిలోని పాఠశాలల్లో వాటర్ బెల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు. ఎంఈఓ భువనేశ్వరి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు డి.హైడ్రేషన్కు ఉరికాకుండా వాటర్ బెల్ అమలు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దీని ప్రకారం ప్రతి గంటకు ఒకసారి అంటే 10,11,12, గంటలకు వాటర్ బెల్ మోగించి. విద్యార్థులు తప్పనిసరిగా మీరు తాగేలా చూస్తున్నామన్నారు.

## ఇఫ్తార్ విందు...ఆకేపాటి ఫౌండేషన్



**అన్నమయ్య, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** అకేపాటి ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆకేపాడు (పెద్దురు) ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాడు చేసిన అకేపాటి సోదరులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్ని వారికి విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్ డబ్ల్యూ పిసి శిక్షణ తరగతులు




**కంభం, పెన్ పవర్, మార్చి 27 :** ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రంలో నియోజకవర్గస్థాయి కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు చెత్త సంపద తయారీపై 6 రోజులపాటు జరిగిన శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. కంభం సర్పంచ్ పల్నాటి బోడేయ్య ఆధ్వర్యంలో కంభం మేజర్ పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి శిక్షణ తరగతులను పర్యవేక్షించారు. ఈనెల 21 నుండి 27 వరకు బి పేట, అర్ధవీడు, కంభం, గిద్దలూరు, రాచర్ల,కొమరోలు మండల కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు చెత్త సంపద తయారీపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కంభం ఎంపీడీవో టి.వీరభద్రా చారి శిక్షణ తరగతులకు విచ్చేసిన కార్యదర్శులు, క్లాప్ మిత్రలు,మరియు షెడ్డు మిత్రలచే చెత్త నుండి సంపద తయారీపై ప్రతిజ్ఞ చేయించారు. గ్రామపంచాయతీ పరిధిలో క్లాప్ మిత్రాలు తడి చెత్త మరియు పొడి చెత్తను సేకరించి ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలకు తరలించి తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారీ ద్వారా గ్రామపంచాయతీ ఆదాయాలను పెంచాలని పేర్కొన్నారు. గ్రామాల్లో గల ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలన్నారు. కార్యదర్శులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈవో అండ్ పి ఆర్ డి బి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ద్వారా కార్యదర్శులు,క్లాప్ మిత్రులు చెత్త సంపద ద్వారా గ్రామపంచాయతీ ఆదాయ వనరులను పెంపొదించుకోవాలని కోరారు. మండల స్థాయిలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో కంభం ఎంపీడీవో వీరభద్రాచారి కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఈవోపీఆర్డీలు బి విజయలక్ష్మి డి బ్రహ్మయ్య కంభం మేజర్ పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి బిపిఆర్సి సురేష్ బాబు కార్యదర్శులు ట్రైనింగ్ టి ఓటిలు, ఎంఓటీలు, గ్రీన్ అంబాసిడర్లు,షెడ్డు మిత్రాలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైకాపా నేతలుగా చెన్నారెడ్డి, సుభాష్ రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, మార్చి 27 :** రాష్ట్ర వైఎస్ఆర్సిపిలో పొదిలి ప్రాంతానికి చెందిన ఇరువురుకి చోటు దక్కింది ఆ పార్టీ రాష్ట్ర వాలంటీర్ల విభాగపు సంయుక్త కార్యదర్శిగా పొదిలి పట్టణానికి చెందిన గోల మారి చెన్నారెడ్డి నియమితులయ్యారు అదేవిధంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి సోషల్ వింగ్ సంయుక్త కార్యదర్శిగా మండలంలోని కుంచేపల్లి గ్రామానికి చెందిన పేరం సుభాష్ రెడ్డి నియమించబడ్డారు ఈ మేరకు ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు గురువారం చెన్నారెడ్డి, సుభాష్ రెడ్డిలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీ పదవులు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు తమకు పార్టీ పదవులు వచ్చేందుకు సహకరించిన వారందరికీ చెన్నారెడ్డి, సుభాష్ రెడ్డిలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

### పొదిలి ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులఅవినీతిపై

## విచారణ జరిపించాలి : సిపిఐ నేత రత్నం




**పొదిలి, పెన్ పవర్, మార్చి 27 :** పొదిలి ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై సోషల్ మీడియాలో వస్తున్న అవినీతి ఆరోపణలపై ఉన్నత అధికారులు విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కె వెంకటరత్నం డిమాండ్ చేశారు గురువారం ఆయన పొదిలిలో మాట్లాడుతూ ఇక్కడి ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు బిల్లులు మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ల నుండి లంచాలు అడుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు. ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చేయడంలో లంచాలు అడగడం ఏమిటని ఆయన ప్రశ్నించారు ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి సాగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వివరించడం మంచి పద్ధతి కాదన్నారు ఇప్పుడే కైనా ఆ శాఖ ఉన్నత అధికారులు స్పందించి, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని వెంకటరత్నం కోరారు. లేకుంటే కాంట్రాక్టర్లతో కలిసి పొదిలిలోనే ఆర్డబ్ల్యుఎస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వెంకటరత్నం హెచ్చరించారు.

## బలిజపల్లి శ్రీ గంగమ్మ తల్లి జాతరలో ముక్కా వరలక్ష్మీ



**రైల్వే కోడూరు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 :** రైల్వే కోడూరు పట్టణం నడిబొడ్డున వెలిసిన శ్రీ శ్రీ శ్రీ బలిజపల్లి గంగమ్మ తల్లి దేవస్థానంలో మార్చి 27,గురువారం అమ్మవారిని దర్శించుకున్న రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్చార్జి , కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి శ్రీమతి ముక్కా వరలక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ముక్కా వరలక్ష్మీ గారికి, ఆలయ కమిటీ, అర్చకులు, స్థానిక కూటమి నాయకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గంగమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మతల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని ముక్కా వరలక్ష్మీ గారు అమ్మవారిని కోరుకున్నారు. లిఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక కూటమి నాయులు, ముక్కా అభిమానులు పాల్గొన్నారు.

## ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలి : సిపియం డిమాండ్



**గూడూరు, పెన్ పవర్, మార్చి 27 :** ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై పడుతున్న విద్యుత్ భారాలను వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల అమలను నిలిపివేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు టి. సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. గురువారం గూడూరులో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సి.పి.ఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ, వంకిన గుంట ప్రాంతంలో నివాసముంటున్నవారికి ఖాళీ చేయాలనే జారీ చేసిన నోటీసులను తక్షణమే రద్దు చేయాలని, వారికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. రైతులకు ఇన్-పుట్ సబ్సిడీ అందించాలని, అసెంబ్లీ సమావేశాల్లో కౌలు సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షుడు బి.వి. రమణయ్య మాట్లాడుతూ, ఆటో కార్మికులకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, వాహన మిత్ర పథకం కింద రూ. 15,000 అందించాలని, అలాగే గూడూరులో అసంపూర్తిగా ఉన్న చల్లకాలువ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రజల అర్జీలను స్వీకరించిన సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి. వెంకటరామిరెడ్డి, సేలం సేకరాచారి, గండికోట మధు, పామంజి మణి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంవారిపల్లిలో ఏప్రిల్ 1 నుంచి 22వ ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 27 :** చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ప్రకాశం, పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లాల స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను తేదీ 1-04-2025 నుండి 7-04-2025 వరకు నిర్వహించనున్నట్లు ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా గత 21 సంవత్సరాలు నుండి క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామని తెలిపారు.

### గిద్దలూరు నగరపంచాయతీ వైసీపీ అధ్యక్షునిగా నియమితులైన

## మానం బాలిరెడ్డికి సన్మానం



**గిద్దలూరు, పెన్ పవర్, మార్చి 27 :** గిద్దలూరు నగర పంచాయతీ వైసీపీ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మానం బాలిరెడ్డిని గురువారం వారి నివాసంలో కౌన్సిలర్, నగరపంచాయతీ శ్రేణుల, కార్యకర్తలు, కలిసి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి మాట్లాడుతూ అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి, సిఫారస్సు చేసిన మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిద్దలూరులో పార్టీ బలోపేతానికి, విజయానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

### ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో

## రెండో విడత రంజాన్ తోఫా పంపిణీ



**గూడూరు, పెన్ పవర్, మార్చి 27 :** ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం బాలాజీ నగర్లోని ప్రగతి ఆఫీస్ వద్ద రెండో విడత "రంజాన్ తోఫా" పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రగతి సేవా సంస్థ సభ్యులైన లలిత బ్రాండ్ వెంకటేశ్వర్లు, నారాయణ సంపూర్ణ సహకారంతో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేలా 30 కుటుంబాలకు 18 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, రెండో విడత తోఫా పంపిణీ పూర్తయిందని, మూడో విడత తోఫా శనివారం ఇవ్వనున్నట్టు తెలిపారు. పేద ముస్లిం సోదరులందరికీ తోఫా అందేలా ప్రగతి సేవా సంస్థ సభ్యులందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్రావు, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కేఆర్ఎం, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, కోటా వెంకటేశ్వర్లు, పిల్లిల్ల శ్రీనివాసులు, డిష్ నాగరాజు, తూపిలి యశ్వంత్ కృష్ణారెడ్డి, శ్రీహరి, శ్రీధర్, విజయ్, శ్రావణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం యూత్ సొసైటి దాతృత్వం అభినందనీయం



**ఆర్సి ఇన్చార్జీ, యర్రగొండపాలెం, పెన్ పవర్ మార్చి 27 :** పేదవాని ఆకలి తీర్చడంలో,నిస్సహాయస్థితిలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడం గొప్ప ధార్మికతత్వమని ఆదిశగా ముస్లీం యూత్ సొసైటి సేవాకార్యక్రమాలు చేపట్టడం అవినందనీయమని ప్రముఖవైద్యులు మన్నే రవీంద్ర ,పలువురు ముస్లీం పెద్దలు అన్నారు.గురువారం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 250 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణి చేసారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్యఅతిధులు పేదలకు , అలాగే మతసామరస్యాన్ని చాటుతూ హిందూ మహిళలకు కూడా రంజాన్ తోఫా అందించడం జరిగింది. తన వంతు సమాజసేవగా భావించిన కాంట్రాక్టర్ గ్రంధి శీల సూర్యం ముస్లిం మహిళలకు చీరలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా మండలంలోని మత పెద్దలకు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, అందరూ సేవాభావం కలిగి ఉండాలని మహమ్మద్ ప్రవక్త ఆశయాలను ,ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు ఇస్మాయిల్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు అందరి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో

మత పెద్దలు మౌలానా హిదాయతుల్లా ,మొగల్ కరిముల్లా బేగ్, షేక్ జిలాని, సయ్యద్ జబివుల్లా, షేక్ ఇలియాజ్, సయ్యద్ మహబూబాబాద్, సయ్యద్ అమానుల్లా, షేక్ అర్షవలి, షేక్ మౌలానా జుబేర్, మౌలానా హనీఫ్, మౌలానా మహమ్మద్ హుస్సేన్, రిటైర్డ్ ఏఎస్ఐ మాబువలి, ముస్లిం యూత్ సొసైటీ ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జి మంద మరియ బాబు, సభ్యులు. షేక్ చోటు, సయ్యద్ ముక్తియార్, షేక్ సత్తార్, షేక్ నాజ్ భాష, షేక్ బాషా, షేక్ ఖాసిం వలి, షేక్ అబ్దుల్లా, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా లింగంగుంట్ల రాములు



**పుల్లలచెరువు, పెన్ పవర్, మార్చి 27 :** పుల్లల చెరువు మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు ఎన్నికయ్యారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలో లాటరీలో ఆ పదవిని వైసిపి తన ఖాతాలో వేసుకోంది. గతంలో మండల పరిషత్ లో వైసిపికి పదకొండు,టిడిపికి నలుగురు సభ్యులున్నారు.ఇటీవల శతకొడు ఎంపిటిసి ఎంపిపి కందుల వెంకటయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో టిడిపికి ఐదుగురు సభ్యులున్నారు.ముటుకుల,ఇసుక త్రిపురవరం ఎంపిటిసి సభ్యురాళ్లు టిడిపికి జైకొట్టడంతో టిడిపి సంఖ్యా బలం ఏడుకు పెరిగింది.వైసిపికి ఎనిమిది మంది ఉన్నారు.కానీ మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికకు వైసిపి కి చెందిన గంగవరం ఎంపిటిసి కోట్ల నరసమ్మ హాజరుకాకపోవడంతో ఏడుగురు సభ్యులు,టిడిపి తరపున ఏడుగురు సభ్యులు హాజరయ్యారు.దీంతో ఇరు పార్టీల బలాబలాలు సమానంగా ఉండడంతో ఎన్నికల అధికారి,జిల్లా అగ్రి ట్రైడ్ మార్కెటింగ్ అధికారి కె.వి.ఎన్ ఉపేంద్రకుమార్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లాటరీ నిర్వహించారు. ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు,నాయుడుపాలెం ఎంపిటిసి పెద్దిటి నాగభూషనమ్మ పేర్లతో ఒక్కొక్కరికి ఐదు చీటీలలో వారి పేర్లురాసి,ఇరు వర్గాల సమ్మతితో లాటరీ తీయగా లింగంగుంట్ల రాములు పేరు రావడంతో ఉపాధ్యక్ష పదవి కి రాములు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎంపిటిసి లింగంగుంట్ల రాములుకు ఎన్నికల అధికారి ఉపేంద్ర కుమార్ నియామకపత్రాన్ని అందజేసి,రాములుతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ ఎన్నికకు పోలీస్ శాఖ గట్టి భద్రతా ఏర్పాట్లను చేసింది.పోలీసులు ఎన్నికల కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు.

## మాలకొండారెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన దద్దాల





**పీసీపల్లి, పెన్ పవర్, మార్చి 27 :** లక్ష్మక్కపల్లి పంచాయతీ (మాజీ రేషన్ షాప్ డీలర్ ) వైసీపీ సీనియర్ నాయకుడు బద్దెల మాలకొండారెడ్డి దశదిన కర్మకు కనిగిరి వైసీపీ పార్టీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బద్దెల మాలకొండా రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాలకొండా రెడ్డి మరణం వైకాపా పార్టీకి తీరనిలోటన్నారు. సీనియర్ నాయకులు మంచితనానికి మారుపేరు మాలకొండా రెడ్డి అన్నారు. ఇప్పటికే పలు దపాలు మాలకొండా రెడ్డి ని కలిశానని ఆయన చూపిన ప్రేమానురాగాలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన సలహాలు సూచనలు ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. మాలకొండా రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,బద్దెల రత్నారెడ్డి, బద్దెల లక్ష్మణ్ రెడ్డి, నరసింహం,బద్దెల గోపాల్ రెడ్డి రెడ్డి, మల్లికార్జున, చింతగుంపల్లి సర్పంచ్ బాలిరెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సేవలోనే నిజమైన సంతృప్తి

## యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర



ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 27 : రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని యువర్స్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు షీలా నాగేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల 300 మంది రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా షీలా నాగేంద్ర మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ తరపున 2008 సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. దాతల సహాయ సహకారాలతోనే ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. నేటి అన్నదాన కార్యక్రమానికి దాతలుగా మామిళ్ళ ప్రసాద్, జయచంద్ర రెడ్డి, గూండా నాగరాజులు వ్యవహరించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహాయ సహకారము లేనిదే ఏ కార్యక్రమమూ కూడా విజయవంతం కాదు అని తెలిపారు. యువర్ ఫౌండేషన్ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా పట్టణ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, కోటేశ్వరరావు, సభ్యులు సత్రశాల మల్లికార్జున, గీతా లోకేష్, గుండా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కొమరోలు మండల శాఖ అధ్యక్షులుగా మేరీగా రవికుమార్ ఎంపిక



**కొమరోలు పెన్ పవర్ మార్చి 27 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొమరోలు మండల శాఖ అధ్యక్షులుగా మేరిగా రవికుమార్ ఎంపికయ్యారు. వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలాలకు అధ్యక్షులుగా ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతున్నది .అందులో భాగంగా ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా మండలాలకు అధ్యక్షులను ఎంపిక చేస్తున్నారు. కొమరోలు మండల శాఖ అధ్యక్షులుగా న్యాయవాది, యువకుడు వైసిపి క్రియాశీలక సభ్యులు ,చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందిన రాజుపాలెం గ్రామానికి చెందిన మేరీగా రవికుమార్ పేరును గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమైన కొమరోలు మండల వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి, జడ్పిటిసి సభ్యులు సారీ వెంకట నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, కొమరోలు ,అల్లినగరం, చింతల పల్లె, ఎంపిటిసిలు షేక్ సుభాని, ఎన్ తిరుపతిరాజు, జాజం వెంకటరమణ సారె సుజాత తో పాటు వైసీపీకి చెందిన సర్పంచులు, అల్లినగరం వైసిపి నేతలు బంగారు విశ్వరూపం గోల్కొండ అబ్దుల్ సుభాన్ ,తదితరులు బలపరిచి జిల్లా శాఖ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి రవికుమార్ పేరును సిఫారసు చేస్తూ ప్రతిపాదనలు పంపించారు. ఆ మేరకు కొమరోలు మండల శాఖ వైసీపీ అధ్యక్షులుగా మేరీగా రవికుమార్ ను ఎంపిక చేస్తూ జిల్లా శాఖ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వైసిపి కొమరోలు మండల శాఖ అధ్యక్షులుగా రవికుమార్ ఎంపిక పట్ల కొమరోలు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ రవికుమార్కు అభినందనలు తెలిపారు. కొమరోలు మండలంలో వైసీపీ బలోపేతానికి రవికుమార్ అంకితభావంతో కృషి చేస్తారని, ఆయన నాయకత్వంలో గ్రామ స్థాయి నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి, కొమరోలు మండల వైసీపీ నేతలు వెంగయ్య చౌదరి, సారే వెంకట నాయుడు, ఎంపీటీసీలు , సర్పంచులు మండల గ్రామ స్థాయి పార్టీ నేతలు కోరుతున్నారు. కాగా తనకు మండల శాఖ అధ్యక్షులుగా పదవి కల్పించడం పట్ల రవికుమార్ హర్షం వ్యక్తం చేస్తూ , పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, ఒంగోలు జిల్లా పరిషత్ అధ్యక్షురాలు బూచేపల్లి వెంకాయమ్మకు, పార్టీ పెద్దలకు, రవికుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .ఇక కొమరోలు మండల శాఖ అధ్యక్షునిగా తన పేరును ప్రతిపాదించిన గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి కుందూరు నాగార్జున్ రెడ్డికి, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల సీనియర్ వైసీపీ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరితో పాటు ఎంపీటీసీలకు సర్పంచులకు, పార్టీ పెద్దలకు ,కార్యకర్తలకు రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. తాను వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నానని, రాబోవు రోజులలో పార్టీని మరింత బలోపేతం చేసి కొమరోలు మండలంలో తిరుగులేని ఎదురులేని పార్టీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అంతేగాక, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా తన వంతుగా కృషి చేస్తానని అంటూ మండలంలోని వైసీపీ నేతలు ,కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు తమ వంతు పూర్తి సహకారం తనకు అందించాలని రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

## జామియా మసీద్లో ఘనంగా బడిరాత్ వేడుకలు

### విద్యుత్ దీప కాంతులతో సర్వాంగ సుందరంగా జామియా మసీద్



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 27 :** గిద్దలూరు లోని జామియా మసీద్ ముస్లీం భక్తులతో కళ కళ లాడుతోంది. ఈ సందర్భంగా బడిరాత్ విశిష్టత ను వివరిస్తూ మత పెద్దల ఆధ్యాత్మిక ఉపన్యాసాలు కొనసాగాయి. రంజాన్ మాసంలో 27 రోజు ఎంతో పవిత్రమైనది . ఈసందర్భంగా నమాజ్ చేయటం ఎంతో విశిష్టత సంతరించుకుంటుందని మతపెద్దలు వివరించారు. రంజాన్ మాసంలో 30 దినాలు ఉపవాసం ఉండలేని భక్తులు బడిరాత్ నుంచి రంజాన్ పర్వదినం వరకు ఉపవాసాలు ఉంటారు దీంతో గురువారం ఉపవాస దీక్ష కోసం భక్తులు మసీదుకు పరుగులు తీస్తారు. గురువారం రాత్రి నుంచి ప్రారంభమైన నమాజ్ తెల్లవారుఝాము వరకు సాగుతుంది. ఈ సందర్భంగా భక్తులు రోజువారీ ఇషా, తరావ్ నమాజ్తో పాటు ప్రత్యేక నవాజ్ లు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు వింటూ జాగరణ చేస్తారు. ఇదే సందర్భంగా దాన ధర్మాలు చేస్తారు. ఇక ముస్లీం మహిళలు తమ ఇండ్ల వద్దనే నమాజ్ చేస్తూ జాగారం చేస్తారు. బడిరాత్ సందర్భంగా మసీద్ విద్యుత్ దీపకాంతులు విరజిమ్ముతూ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.